RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి -13 సంచిక - 399 | 11 గురువారం జూన్ 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## ఫ్యూచర్ సిటీ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్న రేవంత్



తెలంగాణ చరిత్రలో ఒక సరికొత్త మైలురాయి లిఖించబడబోతోంది. హైదరాబాద్ ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లే 'భారత్ ఫ్యూచర్ సిటీ' కల సాకారమయ్యేందుకు తొలి అడుగు పడింది. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు సాయంత్రం అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ భవన ప్రారంభోత్సవం అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగించనున్నారు.ఈ చారిత్రాత్మక సందర్భంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. "ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు. ఆధునిక భారతదేశానికి నూతన నగరంగా ఈ భారత్ ఫ్యూచర్ సిటీ నిలవబోతోంది" అని అత్యంత ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు.ఈ అథారిటీ భవనాన్ని కేవలం 6 నెలల రికార్డు సమయంలోనే నిర్మించి పూర్తి చేయడం విశేషం. దాదాపు రూ.20 కోట్ల వ్యయంతో, 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ అత్యాధునిక భవనాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. ప్రణాళిక, సాంకేతికత, సుస్థిర అభివృద్ధికి ఈ ఫ్యూచర్ సిటీ ఒక నిలువెత్తు ప్రతీకగా మారబోతోందని సీఎం వెల్లడించారు.ఈ ప్రాజెక్ట్‌లోని మరో విశేషం ఏంటంటే.. ఈ భవనం ప్రారంభం కాకముందే ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (×+దీజ) నుండి 'నెట్ జీరో' (చీవ్ఁవతీశీ) భవనంగా గుర్తింపు పొందింది. అంటే పర్యావరణానికి ఎలాంటి హాని చేయకుండా, సహజ వనరుల వినియోగంతో ఈ కార్యాలయాన్ని రూపొందించారు. ప్రపంచంలోని అత్యంత గొప్ప నగరాల్లో ఒకటిగా ఈ ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని సీఎం స్పష్టం చేశారు.

### ఆమెపై తెలంగాణలో

# ఎలాంటి కేసులు లేవు

### : సీఎం రేవంత్ రెడ్డి



మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఇది బీజేపీ పన్నిన కుట్ర అని, ఆ పార్టీ 'సీట్ల దొంగతనానికి' పాల్పడిందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఇదొక చీకటి రోజని, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. మీనాక్షి నటరాజన్‌పై తెలంగాణలో ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఓట్ల దొంగతనం తర్వాత ఇప్పుడు బీజేపీ సీట్ల దొంగతనానికి దిగిందని ఆరోపించారు. తెలంగాణకు చెందిన ఓ మాజీ కార్పొరేటర్ కేసుకు సంబంధించిన వివరాలను అఫిడవిట్‌లో పొందుపరచలేదని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేయడంతో మధ్యప్రదేశ్‌లో రిటర్నింగ్ అధికారి ఆమె నామినేషన్‌ను తిరస్కరించారు.

ఈ వ్యవహారంపై జైరాం రమేష్ నేతృత్వంలోని కాంగ్రెస్ బృందం ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు ప్రయత్నించగా, వారిని అడ్డుకున్నారని సమాచారం. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.

అయితే, ఈ కేసుకు సంబంధించిన సమాచారాన్ని కాంగ్రెస్ అంతర్గత నేతలే తమకు అందించారని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి ఒకరు చెప్పడం గమనార్హం.

మరోవైపు, ప్రతిపక్షాలను అణచివేసి, దేశంలో ఏక పార్టీ పాలనను స్థాపించడానికే బీజేపీ ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని మీనాక్షి నటరాజన్ ఆరోపించారు.

# భారీ మూల్యం తప్పదన్న డొనాల్డ్


### : ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక



అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి పరాకాష్టకు చేరాయి. చర్చల ప్రక్రియలో ఇరాన్ జాప్యం వహిస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. "మిడిల్ ఈస్ట్ రౌడీ చనిపోయాడు" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సంచలనం సృష్టిస్తున్నాయి. ఇరాన్‌లోని మౌలిక సదుపాయాలపై మరిన్ని దాడులు చేసే అవకాశం ఉందని సంకేతాలను ఆయన ఇచ్చారు. బుధవారం 'ట్రూత్ సోషల్' వేదికగా స్పందించిన ట్రంప్, "ఇరాన్ సైన్యం ప్రస్తుతం తీవ్ర అస్తవ్యస్త స్థితిలో ఉంది. వారి నౌకాదళం, వాయుసేనలు దాదాపుగా ఉనికి కోల్పోయాయి. చర్చలకు రావడంలో వారు ఇప్పటికే చాలా ఆలస్యం చేశారు, ఇప్పుడు దానికి తగిన ప్రతిఫలం అనుభవించక తప్పదు" అని పేర్కొన్నారు. అమెరికాకు చెందిన ఏహెచ్-64 అపాచీ హెలికాప్టర్‌ను కూల్చివేసిన ఘటన తర్వాత ఈ ఘర్షణ వాతావరణం నెలకొంది. దీనికి ప్రతిచర్యగా, మంగళవారం హార్ముజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ వాయు రక్షణ వ్యవస్థలు, రాడార్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా దళాలు దాడులు నిర్వహించాయి. ఇది కేవలం ఆత్మరక్షణ కోసం చేపట్టిన చర్యేనని యూఎస్ సెంట్రల్ కమాండ్ స్పష్టం చేసింది. హెలికాప్టర్‌లోని ఇద్దరు సిబ్బందిని సురక్షితంగా రక్షించినట్లు వెల్లడించింది. అయితే, తమ డ్రోన్‌ను అమెరికా హెలికాప్టర్ ఢీకొట్టడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఇరాన్ వాదిస్తోంది. ఇందుకు ప్రతీకారంగా బహ్రెయిన్, జోర్డాన్, కువైట్‌లలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణి దాడులు చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇరాన్ అణు, సైనిక కేంద్రాలపై అమెరికా-ఇజ్రాయెల్ దళాలు దాడులు చేసినప్పటి నుంచి ఈ వివాదం కొనసాగుతోంది. తాజా పరిణామాల ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు పెరగగా, స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూశాయి.

## 2047 వరకు మోదీయే ప్రధానిగా కొనసాగాలి

### : బండి సంజయ్



భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త చరిత్ర సృష్టించారని, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును బద్దలు కొట్టారని కేంద్ర మంత్రి బండి సంజయ్ కొనియాడారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. ప్రస్తుతం భారతదేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన అరుదైన రికార్డు మోదీ పేరిట లిఖించబడిందని హర్షం వ్యక్తం చేశారు. "రాబోయే 2047 సంవత్సరం వరకూ నరేంద్ర మోదీయే దేశ ప్రధానిగా కొనసాగాలి. ఆయన తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాల వల్ల ప్రపంచ దేశాల ముందు భారతదేశ కీర్తి ప్రతిష్ఠలు శరవేగంగా పెరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే భారత్‌ను 'విశ్వగురు' స్థానంలో నిలబెట్టడం ఖాయం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ వ్యవహారంపై మీడియా అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందించారు. ఆ వివాదం పూర్తిగా కేంద్ర ఎన్నికల కమిషన్ (జుజ×) పరిధిలోని అంశమని స్పష్టం చేశారు. ఇందులో రాజకీయ జోక్యం ఏమీ లేదని, చట్టప్రకారం ఈసీనే దానిపై తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

## ప్రైవేట్ కేసును అడ్డం పెట్టుకొని కుట్ర

### : మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై ఎంపీ చామల



మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించడంపై రాజకీయ రగడ ముదురుతోంది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక చిన్న ప్రైవేట్ కేసును అడ్డం పెట్టుకొని, కావాలనే కుట్రపూరితంగా మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను రిజెక్ట్ చేశారని ఆయన విమర్శించారు.బీఎన్ఎస్ (దీచీూ) యాక్ట్ 230 ప్రకారం ఫామ్ 26 సబ్మిట్ చేయాల్సిన అవసరం లేదని... చట్టాలను తుంగలో తొక్కి బీజేపీ ఈ చర్యలకు పాల్పడుతోందని ఎంపీ స్పష్టం చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐలతో పాటు ఎన్నికల సంఘాన్ని కూడా అడ్డం పెట్టుకొని... బీజేపీ ఈ ఎన్నికలను తమ ఖాతాలో వేసుకోవాలని చూస్తోందని చామల ఆరోపించారు. "మధ్యప్రదేశ్‌లో బలబలాల ప్రకారం బీజేపీకి రెండు రాజ్యసభ సీట్లు, కాంగ్రెస్‌కు ఒక సీటు వచ్చే అవకాశం ఉంది. అలాంటప్పుడు మూడో అభ్యర్థిని బీజేపీ ఎందుకు పోటీలో నిలబెట్టింది?" అని ఆయన ప్రశ్నించారు. దీన్ని బట్టే కాంగ్రెస్‌ను ఎలాగైనా రేసు నుంచి తప్పించాలని బీజేపీ ముందు నుంచే స్కెచ్ వేసిందని అర్థమవుతోందన్నారు.ఇదే తరుణంలో తెలంగాణ ప్రాంతీయ రాజకీయాలను ప్రస్తావిస్తూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కుట్రలు పన్నుతున్నాయని, ఆ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శించారు. మధ్యప్రదేశ్‌లో ఎన్నికల సంఘం ఏకపక్షంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఇక్కడి బీఆర్ఎస్ పార్టీ సమర్థిస్తుందా అని చామల నిలదీశారు. ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తే ప్రజలు బుద్ధి చెబుతారని, ఎప్పటికీ అధికారంలోకి రాలేరని ఆయన హెచ్చరించారు.

# దేశాన్ని కాంగ్రెస్ అగాధంలోకి నెట్టింది : మోదీ



భారత చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన నేతగా జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును అధిగమించిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎన్‌డీయే కూటమి సమావేశంలో కీలక ప్రసంగం చేశారు. ఈ ఘనత తన వ్యక్తిగత విజయమేమీ కాదని, ఎన్‌డీయే కుటుంబం సాధించిన ఉమ్మడి విజయమని పేర్కొన్నారు. అదే సమయంలో కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, 2014 తర్వాత దేశంలో చోటుచేసుకున్న మార్పులను ప్రస్తావించారు. ఆయన ప్రసంగంలోని కీలక అంశాలు..

- నెహ్రూ రికార్డును అధిగమించడం తన జీవితంలో ప్రత్యేక ఘట్టమని మోదీ అన్నారు. ఇంతకాలం ఎన్నికైన ప్రధానిగా ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.
- ఈ విజయాన్ని తన వ్యక్తిగత విజయంగా చూడడం లేదన్నారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు, కార్యకర్తలు, కోట్లాది ప్రజల సహకారంతోనే ఈ ప్రయాణం సాధ్యమైందని పేర్కొన్నారు.
- దేశ ప్రజల రాజకీయ పరిణతి వల్లే స్థిర ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని చెప్పారు. 2014కు ముందు దేశం అస్థిరత, అనిశ్చితి కారణంగా నష్టపోయిందని వ్యాఖ్యానించారు.
- కాంగ్రెస్ దేశాన్ని అవినీతి, విధానపరమైన వైఫల్యాలు, నిరాశలోకి నెట్టిందని ఆరోపించారు. అభివృద్ధి నెమ్మదిగా సాగడాన్ని 'హిందూ గ్రోత్ రేట్'గా పిలవడం తప్పని, దాన్ని 'కాంగ్రెస్ గ్రోత్ రేట్'గా పిలవాలని అన్నారు.
- గత 12 ఏళ్లలో 25 కోట్ల మందికిపైగా పేదరికం నుంచి బయటపడ్డారని చెప్పారు. ఇది ప్రభుత్వ విధానాలు సరైన దిశలో ఉన్నాయనే విషయాన్ని నిరూపిస్తోందన్నారు.
- వికసిత భారత్ లక్ష్యం ఇప్పుడు కేవలం ప్రభుత్వ లక్ష్యం కాదన్నారు. దేశ ప్రజలందరి కలగా, సంకల్పంగా అది మారిందని పేర్కొన్నారు.
- మౌలిక వసతుల అభివృద్ధిలో భారీ పురోగతి సాధించినట్లు వివరించారు. 2014లో 74 విమానాశ్రయాలు ఉండగా ఆ సంఖ్య ఇప్పుడు 160కి చేరిందని చెప్పారు.
- ఎక్స్‌ప్రెస్‌వేలు, మెట్రో సేవలు, రక్షణ ఎగుమతులు, డిజిటల్ లావాదేవీల్లో దేశం గణనీయ పురోగతి సాధించిందని మోదీ పేర్కొన్నారు.
- మొబైల్ ఫోన్ తయారీ, సౌర విద్యుత్ ఉత్పత్తి, సెమీకండక్టర్ రంగాల్లో భారత్ ప్రపంచ స్థాయిలో ముందుకు వెళ్తోందని తెలిపారు.
- యువత, మహిళలు, రైతులు, మధ్యతరగతి ప్రజల ఆశయాలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అభివృద్ధి పరుగులో ఎవరూ వెనుకబడొద్దనే ఉద్దేశంతో పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వివరించారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# డ్రగ్స్ నిర్మూలనకై అవగాహన కల్పిస్తూ మొక్కలు నాటిన... మద్దిరాల పోలీస్.

హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి ) సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారిని అంతమొందించడమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ లిగల్ టీం నేతృత్వంలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా వినూత్న, ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు సంకేతంగా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో సూర్యాపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటారు. దీనిలో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు మద్దిరాల మండలంలోని ఉన్న హెల్త్ సెంటర్ స్థానిక ప్రభుత్వ వైద్యులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్ మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి పోలీస్ అధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాము అని ఎస్ఐ ఎం వీరన్న అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువతను, ప్రజలను డ్రగ్స్ భూతం పట్టిపీడిస్తోంది. మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత కేవలం పోలీస్ శాఖపైనే కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరిపైనా ఉంది. ప్రజల్లో, ముఖ్యంగా యువతలో విస్తృత అవగాహన కల్పించేందుకే ఈ ప్రత్యేక మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాం. మొక్కలు ఎలాగైతే జీవాన్ని ఇస్తాయో, డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడం కూడా అంతే ముఖ్యం అని చాటిచెప్పడమే మా సంకల్పం,
మొక్కలు నాటే ఈ వినూత్న కార్యక్రమం ద్వారా డ్రగ్స్ నిర్మూలనకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు, అధికారులు కలిసికట్టుగా పోరాడాలని మద్దిరాల



పోలీస్ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ తబిత, వ్యవసాయ అధికారి అనిషా రూహి, ప్రాథమిక ఆరోగ్యఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆట, పాట, చదువు బాల్య జీవితానికి బంగారు బాట..

## ఆట,పాట, చదువు అన్ని అంగులతో ఆర్భాటంగా లండన్ కిడ్స్ స్కూల్ ప్రారంభోత్సవం






రంగారెడ్డి జిల్లాఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్‌లో ఉదయ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ ఎదురుగా నిర్వహించిన 9 లండన్ ప్రీ కిడ్స్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు నాణ్యమైన విద్య అందించడంలో ప్లే -స్కూల్స్ కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అలాగే స్కూల్ యజమానులు సాయి, సునీల్ కుమార్ రెడ్డి, రూప రాణి లు మాట్లాడుతూ..
చిన్నపిల్లలకు కేవలం ఆటపాటలు మాత్రమే కాకుండా మొక్కలు నాటడం, అన్ని మతాల పండుగలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పిల్లలకు శారీరకంగా మాత్రమే కాకుండా మానసికంగా దృఢంగా అవ్వడం కోసం ఈవెంట్స్ కూడా నిర్వహిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్, చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సిద్ధాంత్, నూతి శ్రీనివాస్, పద్మారెడ్డి అలాగే ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల ఫీజుల దోపిడీని అరికట్టాలి

## ఏబీవీపీ రాష్ట్ర ఖేల్ కో కన్వీనర్ బండారి ప్రశాంత్

మెదక్,జూన్10(హైద్రాబాద్ ఎస్టేట్):
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఎబివిపి)మెదక్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారం ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఎబివిపి నాయకులు బుధవారం రోజు డిఈవో కు వినతి పత్రం సమర్పించారు.
ఈసందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర ఖేల్ కో కన్వీనర్ బండారి ప్రశాంత్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాని ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ రేటు కూడా క్రమంగా తగ్గుముఖం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలలను పటిష్ఠపరచి, అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతున్నాయని విమర్శించారు. యూనిఫాంలు,బస్ ఫీజులు, స్పెషల్ ఫీజులు,పుస్తకాల ఫీజులు మరియు వివిధ బ్రాండ్ల పేర్లతో వేల నుంచి లక్షల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు.ఎల్‌కేజీ నుంచి ఉన్నత తరగతుల వరకు చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.
కాబట్టి ప్రైవేట్ పాఠశాలల ఫీజులపై ప్రభుత్వం కఠిన నియంత్రణ చర్యలు తీసుకొని, విద్యాశాఖ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని



కోరారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.
ఈకార్యక్రమంలో వంశీ, సంతోష్,చంద్రశేఖర్ నవీన్,అరవింద్,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లల పాఠశాల ఫీజుల్లో 50% రాయితీ ఇవ్వాలి: జిల్లా కలెక్టర్‌కు 'టీఎస్జేయూ' వినతి

## హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి నిర్మల్

## నిర్మల్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

## రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నరగౌని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ నేతృత్వంలో కలెక్టర్‌తో భేటీ


నిర్మల్, జూన్ 10 ():
జిల్లాలో అహర్నిశలు శ్రమిస్తూ ప్రజా సమస్యలపై వార్తా కథనాలు రాస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పెద్దపీట వేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీజేయూ) రాష్ట్ర కమిటీ కోరింది. బుధవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను టీఎస్జేయూ రాష్ట్ర, జిల్లా నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డా. పురుషోత్తం నరగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ఒక సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు స్థానిక కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల్లో 50 శాతం రాయితీ (కన్సెషన్) కల్పించేలా యాజమాన్యాలకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.
నిర్మల్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక:
అంతకుముందు, నిర్మల్ జిల్లా టీఎస్జేయూ గత కార్యవర్గ కాలపరిమితి ముగియడంతో రాష్ట్ర కమిటీ



పర్యవేక్షణలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా సిరిగే రమేష్, ఉపాధ్యక్షుడిగా గోగుర్ల సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాహుల్ గౌడ్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నిర్మల్ జిల్లా బాధ్యులకు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నరగౌని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.
ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షుడు సిరిగే రమేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల హక్కుల సాధన కోసం, వారి కుటుంబాల సంక్షేమం కోసం నూతన కార్యవర్గం అహర్నిశలు పనిచేస్తుందని, యూనియన్ జెండాను జిల్లాలో మరింత బలంగా ముందుకు తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర, జిల్లా స్థాయి ముఖ్య నేతలు, వర్కింగ్ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీలకు 120 కాలేజీ హాస్టల్స్, 150 గురుకులాలు మంజూరు చేయాలి

## జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్



హైదరాబాద్, జూన్ 10: బీసీ కాలేజ్ హాస్టల్లలో, బీసీ గురుకులాలలో విద్యార్థులకు సీట్లు దొరకక చాలామంది విద్యకు దూరమవుతున్నారని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం కాచిగూడ లోని బీసీ మహాసభ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీ విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో బీసీలకు 120 కాలేజీ హాస్టల్స్, 150 బీసీ గురుకులాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ గురుకులాలలో ఇటీవల వచ్చిన పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో 99 శాతం ఉత్తీర్ణత సాధించడం, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు రావడంతో విద్యార్థుల నుంచి డిమాండ్ పెరిగిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న 350 బీసీ కాలేజ్ హాస్టళ్లకు, 330 బీసీ గురుకులాలకు ఒక్కదానికి కూడా సొంత భవనం లేకపోవడం శోచనీయమని అన్నారు. వెంటనే వాటికి సొంత భవనాల నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే జీవో నెంబర్ 7 రద్దు చేసి పాత పద్దతిలోనే ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని కొనసాగించాలని, ఫీజుల బకాయిలు రూ. 8 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఉద్యోగ నియామకాల్లో బీసీలకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన రోస్టర్ విధానాన్ని సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని ఆయన హెచ్చరించారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

హైదరాబాదు ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి ) మండల కేంద్రంలోని ముకుందపురం గ్రామానికి చెందిన కోరిపల్లి సురేష్ రెడ్డి తన ట్రాక్టర్ ద్వారా ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా పాలేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సమయంలో మద్దిరాల వద్ద పట్టుకొని కేసు నమోదు చేయడమైనది అని స్థానిక ఎస్ఐ ఎం వీరన్న అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమంతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని. ఇసుక అక్రమ తవ్వకాలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా



చేసినట్లయితే వారి మీద చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎస్ ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య



మెదక్,జూన్10(హైద్రాబాద్ ఎస్టేట్):
కుటుంబ కలహాలతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మండల పరిధిలోని పొడ్చెన్ పల్లి గిరిజన తాండలో చోటుచేసుకుంది.పోలీసులు, కుటింబీకుల సమాచారం మేరకు వివరాలు ఇలాఉన్నాయి.పొడ్చన్ పల్లి గ్రామానికి చెందిన కేతావత్ శ్రీను నాయక్ (28) ఓ ప్రయివేటు పెట్రోల్ పంపులో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.అయితే అదే గ్రామానికి చెందిన కేతావత్ నిఖిత తో ఐదు సంవత్సరాల క్రితం వివాహం చేయగా సంసారం సాఫీగా సాగి ఇరువురు మగ సంతానం కావడంతో ఆర్థిక ఇబ్బందులతో తరుచు భార్య, భర్తల మధ్య గొడవ జరుగుతుండేదని, మంగళవారం మృతుడు విధులు ముగించుకొని ఇంటికి రాగ భార్య తో గొడవ జరుగడం తో ఈవిషయమై మృతుడు గ్రామ పెద్దల వద్ద చెప్పడం తో గ్రామ పెద్దలు ఇరువురిని పిలిపించి. నచ్చజెప్పి పంపించి వేశారు. అయితే సాయంత్రం మళ్ళీ భార్య, భర్తల మధ్య గొడవ చోటుచేదుకోవడంతో తీవ్ర మనోవేదనకు గురైన మృతుడు చస్తేనే సమస్యకు పరిష్కారం అంటు ఇంటి నుండి బయటకు వెళ్ళి తమ వ్యవసాయ క్షేత్రం లో ఉన్న చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడు.ఈవిషయం తెలుసుకున్న గ్రామస్తులు మృతుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టి వ్యవసాయ క్షేత్రంలో చెట్టుకు ఉరి వేసుకున్న మృతుణ్ణి గుర్తించి వెంటనే కిందకు దింపి మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతిచేందున్నట్లు ధ్రువీకరించడంతో మృతుడి తల్లి దేవ్లీ పాపన్నపేట పోలీసుల కు పిర్యాదు చేయడంతో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహన్ని కుటింబికులకు అప్పగించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.కాగా మృతుడికి తల్లి దేవ్లీ, భార్య నిఖిత,ఇరువురు కుమారులు ఉన్నారు.

# కేమిడీ సిద్దిశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా... బి ఆర్ ఎస్ వి తుంగ బాలు జన్మదిన వేడుకలు.




హైదరాబాద్ ఎస్టేట్ జూన్ 10 2026 బుధవారం ఆలేరు.
తెలంగాణా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు జన్మదిన వేడుకలు ఆలేరు పట్టణంలో కేమిడి సిద్దిశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.తుంగ బాలు జన్మదిన సందర్బంగా ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్లు పంపినీ మరియు బస్టాండ్ ఆవరణలో కేక్ కట్టింగ్ కార్యక్రమలు నిర్వహించరు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ అనసూయ, బిజినె మధుకర్, బండ రమేష్ భూతరాజు కానుకరాజు, మోతె వెంకటేష్,శెనిగారం హరీష్,తిరుమలేష్, రాకేష్,సందీప్,నర్సింహా తదితరులు పాలొగొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



## తుమ్మలూర్ గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు 10,000 ఆర్థిక సహాయం



హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్ 10
తుమ్మలూర్ గ్రామంలో ప్రజా సేవలో నిరంతరం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సామాజిక సేవా దృక్పథంతో మద్ది సునీత రెడ్డి గారు ₹10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామ పరిశుభ్రత కోసం ఎండనక, వాననక శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తిస్తూ ఈ సహాయాన్ని అందించడం అభినందనీయమని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మద్ది సునీత రెడ్డి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. సహాయం అందుకున్న కార్మికులు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు. "గ్రామ పరిశుభ్రతకు కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ యాదవ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో ఘనంగా కంఠరెడ్డి తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు

మెదక్,జూన్10(హైద్రాబాద్ ఎస్టేట్):
మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కంఠరెడ్డి తిరుపతి రెడ్డి 58వ జన్మదిన వేడుకలు బుధవారం రోజు మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా,పార్టీ కార్యకర్తలు, నాయకులు,అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు.
అనంతరం మెదక్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి ఏడుపాయల వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలో పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని కంఠరెడ్డితిరుపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఏడుపాయల దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించిన కంఠరెడ్డి తిరుపతి రెడ్డి అమ్మవారికి బోనాలు నిర్వహించి,ప్రత్యేక పూజలు చేశారు. జన్మదిన వేడుకల్లో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్,పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా



కంఠరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ప్రతిపక్షంలో ఉంటూ ఎలాంటి హోదా,పదవి లేకుండానే ప్రజల కోసం పనిచేస్తున్నానని తెలిపారు. ప్రజల ప్రేమాభిమానాలు,కార్యకర్తల అండదండలు తనకు ఎంతో బలాన్నిస్తున్నాయని పేర్కొన్నారు.
అలాగే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్,మాజీ మంత్రులు హరీష్ రావు,కేటీఆర్ ఆశీస్సులు తనకు ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని,కెసిఆర్ ను మరోసారి



ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రజాక్షేత్రంలో నిరంతరం పనిచేస్తానని అమ్మవారి సాక్షిగా చెబుతున్నానని,కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసే వరకు మెదక్ నియోజకవర్గాన్ని విడిచిపెట్టనని కంఠరెడ్డి తిరుపతి రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాసేవే తన లక్ష్యమని, ప్రజల కోసం తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మెదక్ నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాలకు చెందిన నాయకులు,అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ అమోఘమైన నేతృత్వాన్ని, 12 సంవత్సరాల పాలనను ఘనంగా




హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) హైదరాబాద్
మన ప్రియతమ ప్రధాని, విశ్వగురు శ్రీశ్రీశ్రీ నరేంద్ర మోడీ అమోఘమైన నేతృత్వాన్ని, 12 సంవత్సరాల పాలనను ఘనంగా మరియు ఎక్కువ కాలం పాలించిన ప్రధానిగా పేరుగాంచిన మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ కోసం బిజెపి మహంకాళి జిల్లా ఎండోమెంట్ సెల్ ప్రతిష్టాత్మకంగా కార్యక్రమం నిర్వహించింది.
రాష్ట్ర ఎండోమెంట్ సెల్ కన్వీనర్ శ్రీ సూర్య ప్రకాశ్ ఆదేశాల మేరకు, ఈరోజు మహంకాళి జిల్లా ఎండోమెంట్ జాయింట్ కన్వీనర్ గోపాల్ గురుస్వామి ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్ బండ్ శివాలయం గోశాలలో ప్రత్యేక పూజా, అర్చనలు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సెల్ సభ్యులు తోలుపు నూరి రమేష్ గౌడ్, జగదీష్ కుమార్, వై శ్రీనివాస్ సిద్దప్ప, నర్సింహా, నవీన్ పాల్గొన్నారు. పండితుల సూచనల ప్రకారం సంపూర్ణ పూజలు ఘనంగా నిర్వహించబడ్డాయిసభ్యులు ప్రధాని మోదీ బలోపేతమైన, దీర్ఘాయుష్మాన్ మరియు జరగునియ రాజనీతిక, సామాజిక సేవలలో మరింత విజయవంతమైన మార్గదర్శకత్వాన్ని భగవంతుని కృపతో కోరుకున్నారు. రాష్ట్ర ఎండోమెంట్ సెల్ తరపున మేము ఈ మహోత్సవావసరాన్ని ఎంతో గౌరవంగా నిర్వహించినందుకు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సాదర ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం. భవిష్యత్తులో ప్రజాభిమానాలకు సామరస్యంగా సేవచేసే దిశగా రాజ్య, జిల్లా స్థాయిల్లో మరిన్ని కార్యక్రమాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయురారోగ్యాలు ప్రసాదించి దేశానికి మరింత కాలం సేవ చేసే శక్తిని అందించాలని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్ 10
కందుకూరు మండల పరిధిలోని ఉట్ల పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ సేవలో 12 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా బొక్క నర్సింహరెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలతో దేశ సేవలో మరింత కాలం కొనసాగాలని ప్రార్థించినట్లు తెలిపారు.
భారతదేశాన్ని పరమ వైభవ స్థితికి చేర్చే శక్తి, సంకల్పబలం వారికి కలగాలని ఆకాంక్షించారు.
మోదీ నాయకత్వంలో కోట్లాది మంది హిందువుల చిరకాల ఆకాంక్ష అయిన రామమందిర నిర్మాణం పూర్తయిందని, జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370ను రద్దు చేసి దేశ సమైక్యతను బలోపేతం చేశారని పేర్కొన్నారు. ముస్లిం మహిళల గౌరవాన్ని పరిరక్షించే దిశగా త్రిపుల్ తలాక్ విధానాన్ని రద్దు చేసి వారికి న్యాయం చేశారని తెలిపారు.
పేద ప్రజల సంక్షేమం కోసం కోట్లాది కుటుంబాలకు గృహాలు, ఉచిత రేషన్, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు అందించారని, రైతుల కోసం పీఎం కిసాన్ వంటి పథకాలను అమలు చేశారని చెప్పారు. యువతలో ఆవిష్కరణలు, స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా వంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టి దేశ సమగ్రాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు.
వికసిత భారత్2047 లక్ష్యంతో భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా తీర్చిదిద్దేందుకు మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని, ఆ మహత్తర సంకల్పం సాకారం కావాలని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తీరటి లక్ష్మణ్



ముదిరాజ్ బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ సాధ మల్లారెడ్డి రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పల్లె కృష్ణ గౌడ్, జిల్లా నాయకులు జిట్టా రాజేందర్ రెడ్డి జగశ్వర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు బొక్క సత్యనారాయణ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు చిలుకల రఘునందన్ గౌర ప్రభాకర్ సురసాని భూమి రెడ్డి మాసన్న వెంకట్ రెడ్డి బక్క మల్లేష్ దాసర్లపల్లి సర్పంచ్ బాల్ రాజ్ కళ్లెం చెన్నారెడ్డి అర్చన పాండు దయాకర్ ముదిరాజ్ నరసింహ మల్లేష్ దేరంగుల నవీన్ ఢిల్లీ అనిల్ భూపతిరెడ్డి వినోద్ గౌడ్ చెన్నయ్య మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు







## గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

హైదరాబాద్ ఎస్టేట్ 10 జూన్ మంచిర్యాల
రామగుండం సీపీ, డీసీపీల ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పరిధిలో పోలీసులు గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గంజాయి సేవించేవారు, విక్రయించేవారిపై వచ్చిన ముందస్తు సమాచారం ఆధారంగా అనుమానితుల ఇళ్లలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ప్రత్యేకంగా నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించారు. ఈ డాగ్ స్క్వాడ్ సహాయంతో ఎక్కడైనా గంజాయి దాచి ఉంచితే సులభంగా పసిగట్టవచ్చని పట్టణ ఎస్ ఐ శ్రీధర్ తెలిపారు. రామకృష్ణాపూర్ పరిధిలో ఎవరికైనా గంజాయి తాగే అలవాటు ఉన్నా, లేదా విక్రయించే అలవాటు ఉన్నా తక్షణమే మానుకోవాలి. లేని



పక్షంలో చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గంజాయి మహమ్మారిని పూర్తిగా అరికట్టడానికి ఈగల్ (జూూ+హజు) అనే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసిందని, ఈ బృందం నిరంతరం నిఘా ఉంచుతూ గంజాయి రహిత సమాజం కోసం కృషి చేస్తోందని ఎస్.ఐ పేర్కొన్నారు. మన ప్రాంతంలో ఎక్కడైనా



గంజాయి విక్రయిస్తున్నా లేదా సేవించడానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి, గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రామకృష్ణాపూర్ పోలీసులు ప్రజలను కోరారు.

# గుప్త నిధుల వదంతులు నమ్మవద్దు..

### – పుకార్లు పుట్టిస్తే చర్యలు తప్పవు, – సీఐ విశ్వేశ్వర్,

### – దూపకుంట చెరువు కట్ట రాతి స్తంభం తొలగింపుపై పోలీసుల విచారణ,

"దూపకుంట చెరువు కట్ట సమీపంలో పురాతన రాతి స్తంభం తొలగించి గుప్త నిధులు వెలికితీశారంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులను ప్రజలెవరూ నమ్మవద్దు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం" అని గీసుగొండ సీఐ విశ్వేశ్వర్ హెచ్చరించారు. దూపకుంట గ్రామానికి వెళ్లే నూతన బీటీ రోడ్డు పక్కన గల పురాతన రాతి స్తంభాన్ని గుర్తుతెలియని వ్యక్తులు జేసీబీతో తొలగించిన ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను సీఐ విశ్వేశ్వర్ తెలియజేస్తూ.. "దూపకుంట చెరువు కట్ట వద్ద పాతి ఉన్న రాతి స్తంభాన్ని ఎవరో తొలగించి పక్కన పడేశారు. అయితే, దాని కింద గుప్త నిధులు ఉన్నాయని, వాటి కోసమే తవ్వకాలు జరిపారంటూ సామాజిక మాధ్యమాల్లో కొందరు పుకార్లు లేపారు. ఈ విషయం మా దృష్టికి రాగానే సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని క్షుణ్ణంగా పరిశీలించాం. అక్కడ గుప్త నిధులు ఉన్నట్లు గానీ, వాటి కోసం తవ్వకాలు జరిపినట్లు గానీ ఎటువంటి స్పష్టమైన ఆధారాలు లభించలేదు. ఈ ఘటనపై సమగ్ర విచారణ కొనసాగుతోంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై విచారణ అనంతరం తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. బాధ్యతాయుతంగా వ్యవహరించాలి..
ప్రజలంతా సామాజిక మాధ్యమాల్లో వార్తలను షేర్ చేసేటప్పుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీఐ విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను



భయాందోళనలకు గురిచేసేలా వదంతులు వ్యాప్తి చేయవద్దన్నారు. ఎక్కడైనా పురాతన కట్టడాల వద్ద అనుమానాస్పద వ్యక్తుల కదలికలు గానీ, జేసీబీలతో అక్రమ తవ్వకాలు గానీ గమనిస్తే.. తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసు అధికారులకు సమాచారం అందించి సహకరించాలని ఆయన కోరారు.

RNI No Tel/2012/4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
11 గురువారం జూన్ 2026

# తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం







హైదరాబాద్ ఎస్టేట్ 10 జూన్
తెలంగాణ రాష్ట్ర యువతకు విదేశాలలో విస్తృతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో 'తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్' (టామ్‌కామ్), ఉపాధి మరియు శిక్షణ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమం" ఈ రోజు మంచిర్యాల జిల్లా మందమర్రిలో ఘనంగా ప్రారంభమైంది. మందమర్రిలోని 'స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్' (రాణుజ) ఎల్లందు క్లబ్ వేదికగా జరిగిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, కార్మిక శాఖ, గనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి వివేక్ వెంకట స్వామి ప్రారంభోత్సవ ఉపన్యాసం చేశారు. జర్మనీతో పాటు ఇతర యూరోపియన్ దేశాలలో ఉద్యోగ అవకాశాలు సాధించడానికి అవసరమైన జర్మన్ భాషా పరిజ్ఞానాన్ని ప్రాథమిక మరియు మధ్యస్థాయి అభ్యర్థులు ఈ శిక్షణ ద్వారా పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు అంతర్జాతీయ ఉద్యోగ మార్కెట్‌కు సంపూర్ణంగా సిద్ధమవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం, జర్మన్ 'ఆస్బిల్డుంగ్ ' ప్రోగ్రామ్‌కు విజయవంతంగా ఎంపికైన అభ్యర్థులకు మంత్రి చేతుల మీదుగా అధికారిక ఆఫర్ లెటర్లను అందజేశారు. మరియు ఆశావహ అభ్యర్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ .రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (రాజజా) పరిధిలోని ఈ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ కేవలం స్థానిక యువతకే కాకుండా, ఈ ప్రాంత నిరుద్యోగులకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందిస్తూ వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. ఇప్పుడు టామ్‌కామ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయి జర్మన్ భాషా శిక్షణకు కూడా ఈ కేంద్రాన్ని వేదికగా మార్చడం అభినందనీయమన్నారు. అధునాతన వసతులు ఉన్న ఈ కేంద్రం ద్వారా యువత అంతర్జాతీయ అవకాశాలను సులువుగా అందుకోగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం లో శ్రీమతి ఎ.కాంతి వెస్లీ, ఐఏఎస్ కమీషనర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్, పి చంద్రయ్య ఐఏఎస్ అడిషనల్ కలెక్టర్, బి రాములు అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, శ్రీమతి రేఖా రాణి, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్, ఏ రమేష్ బాబు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్, శ్రీమతి నాగభారతి జనరల్ మేనేజర్ మందమర్రి మున్సిపల్ కమిషనర్ టి రాజలింగు, రాము రీజినల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వరంగల్, ఏ రవికృష్ణ డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మంచిర్యాల్, పి అనిల్ కుమార్ మేనేజర్ (TOMCOM), సింగరేణి జీఎంవీటీసీ అడిషనల్ మేనేజర్ శ్రీధర్, తో పాటు సంబంధిత శాఖల అధికారులు, శిక్షకులు మరియు పెద్ద సంఖ్యలో భాషా శిక్షణ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లిన మహిళలు

### మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు

### సమతా ప్రకాష్ ఆధ్వర్యంలో.. భారీగా తరలి వచ్చిన మహిళలు





( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి జూన్ 10:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు సమతా ప్రకాష్ మాట్లాడుతూ... ఫ్యూచర్ సిటీ ఓపెనింగ్ కీ స్వచ్ఛందంగా మహిళలు పెద్ద ఎత్తున తరలిరావడం జరిగిందన్నారు. ఇంటర్నేషనల్ ఫ్యూచర్ సిటీ నీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా.. రేపటి తరానికి ముందుగానే ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేయడం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కెఎల్ఆర్ ఆదేశాల మేరకు... గ్రామ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభకు మహిళలు తరలివెల్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో.. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు సమతా ప్రకాష్ తోపాటు.. మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లిన మహిళలు



హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్ 10
యాచారం మండలం ధర్మన్నగూడ గ్రామం వివో ఏ కొంపోజు మంజుల గ్రామ సంఘం కార్యదర్శి హనుమండ్ల మంజుల మాజీ అధ్యక్షురాలు పెరుమండ్ల యశోద ఆధ్వర్యంలో.. భారీగా తరలి వచ్చిన మహిళలు రంగారెడ్డి జిల్లా యాచారం మండలం ధర్మన్నగూడ డ్వాక్రా మహిళా విభాగంఫ్యూచర్ సిటీ ఓపెనింగ్ కీ స్వచ్ఛందంగా మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది

# భారత్ ఫ్యూచర్ సిటీతో తెలంగాణకు కొత్త దిశ ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి సీఎం రేవంత్ శ్రీకారం

### భవిష్యత్ తరాల కోసం నేటి నుంచే పునాదులు.. ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి వేగం పెంచిన రాష్ట్ర ప్రభుత్వం






హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 10:-
భారత్ ఫ్యూచర్ సిటీతో తెలంగాణ అభివృద్ధికి కొత్త అధ్యాయం ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
రంగారెడ్డి జిల్లా పరిధిలో ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటున్న "భారత్ ఫ్యూచర్ సిటీ" అభివృద్ధి కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం మరింత ఊతమిచ్చింది. ఈ నేపథ్యంలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) నూతన కార్యాలయాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు.
ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, భవిష్యత్ తరాల అవసరాలను ముందుగానే గుర్తించి ప్రపంచ ప్రమాణాలతో కూడిన ఆధునిక నగరాన్ని నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. హైదరాబాద్ అభివృద్ధి చరిత్రను ప్రస్తావిస్తూ, గత పాలకుల దూరదృష్టి కారణంగానే హైటెక్ సిటీ, అవుటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం, వంటి కీలక ప్రాజెక్టులు రూపుదిద్దుకున్నాయని తెలిపారు.
తెలంగాణ ఆర్థికాభివృద్ధిలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తోందని, రాష్ట్ర ఆదాయానికి ప్రధాన ఆధారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా "భారత్ ఫ్యూచర్ సిటీ"ని అంతర్జాతీయ పెట్టుబడులకు కేంద్రంగా, అత్యాధునిక మౌలిక సదుపాయాలతో కూడిన నగరంగా తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు.
2034 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంలో ఫ్యూచర్ సిటీ కీలక మైలురాయిగా నిలవనుందని సీఎం పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యలు, పట్టణ విస్తరణ, వరదల ప్రభావం వంటి భవిష్యత్ సవాళ్లను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగర పరిసర ప్రాంతాల్లో పలు జలవనరుల పునరుద్ధరణ చేపట్టినట్లు వెల్లడించారు.
"లేక్ ఎకానమీ" భావనతో చెరువులను అభివృద్ధి చేసి స్థానిక మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కాలుష్యరహిత, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా గ్రీన్ ఫార్మా, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, ఐటీ సంస్థలు మరియు ప్రపంచ స్థాయి పరిశ్రమలను ఆకర్షించేలా ప్రత్యేక విధానాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ఫ్యూచర్ సిటీ పరిధిలోని గ్రామాలను కూడా అభివృద్ధి ప్రణాళికలో భాగం చేసి ఆధునిక సౌకర్యాలు, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేమా నరేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంచార జాతుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి

## : లేబర్ పార్టీ ఆఫ్ ఇండియా



హైదరాబాద్ ఎస్టేట్, జూన్ 10:
రాష్ట్రంలో జాతీయ రహదారులు, ప్రధాన రహదారుల పక్కన నివసిస్తూ ఎండ, వాన, చలికి గురవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న సంచార జాతుల ప్రజల పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని లేబర్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. దశరథ్ నాయక్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాశ్వత నివాసం లేకుండా రోడ్ల పక్కనే జీవనం సాగిస్తున్న సంచార జాతుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే గుర్తింపు కల్పించి, ప్రభుత్వ స్థలాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి అందించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే వారికి రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు మరియు ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాలైన ఈ కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశాన్ని మానవతా దృక్పథంతో పరిశీలించి, సంచార జాతుల ప్రజల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవాలని లేబర్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున విజ్ఞప్తి చేశారు.





ఎల్బీనగర్..!ఎల్బీనగర్ సిరీస్ రోడ్డు క్వాలిటీ బేకరి వద్ద

"బహుజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కందుకూరి నాగరాజు"

PDSU రాష్ట్ర నాయకులు శ్రీ వి.రియాజ్ గార్ల

జన్మదిన వేడుకలు ఆత్మీయుల మధ్య ఘనంగా చాలువ కప్పి సన్మానం చేసి కేక్ కట్ చేసి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..!

# కార్యకర్తలను పార్టీ, నేను కాపాడుకుంటా

## – ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్,



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 58, 59, 60 డివిజన్ల బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశాన్ని వడ్డేపల్లి లోని ఎన్వీ కన్వెన్షన్ లో మంగళవారం సాయంత్రం నిర్వహించారు
ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కేసీఆర్, కేటీఆర్ సూచన మేరకు బూత్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నాం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నాం కేసీఆర్ గారి 10 ఏండ్ల పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించాలని సూచించారు.ఎస్ఐఆర్ పై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతోంది అని తెలిపారు. బూత్ ల వారీగా కార్యకర్తలను ఓటర్ల గుర్తింపు, మ్యాపింగ్ ప్రక్రియ ను చేపడుతున్నామని అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నామని వివరించారు.మళ్ళీ కేసీఆర్ గారిని అధికారం లోకి తీసుకొచ్చేందుకు సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు.పార్టీ బలోపేతానికి, సభ్యత్వ నమోదు కోసం కార్యకర్తలను సంసిద్ధం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఇమ్మడి లోహిత, కేశబోయిన అరుణ, మిడిదొడ్డి స్వప్న, డివిజన్ ఇంచార్జ్ లు రఘు, సత్యపాల్ రెడ్డి, రైతు సమన్వయ సమితి వరంగల్ పశ్చిమ కన్వీనర్ రాజన్న, నాయకులు నీలం సుహాస్, రాజు, మధు, చిన్న, ఉదిత్, స్నేహిత్, సురేష్, నాగరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రిక్వెస్ట్ బస్ స్టాప్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు గారు..



పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్ వద్ద ప్రజల అవసరాల దృష్ట్యా ఆర్టీసీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిక్వెస్ట్ బస్ స్టాప్ ను మున్సిపల్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్లు, పట్టణ ప్రజలు మరియు ఆర్టీసీ అధికారులతో కలిసి ప్రారంభించిన గౌరవ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు.. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటు బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

### – జడల్‌పేటలో బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు,



మండలంలోని జడల్‌పేట శివారు గాంధీనగర్‌లో పిడుగుపాటుతో ఇల్లు దగ్ధమైన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హామీ ఇచ్చారు.సోమవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసిన సమయంలో రత్న సారయ్యకు చెందిన పూరిల్లు పిడుగుపాటుకు గురై పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున నగదు, బియ్యం అందజేశారు. బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు అవసరమైన కనీస వసతులు కల్పించి అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వసంతరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కామిడి రత్నాకర్ రెడ్డి, గజ్జి రవి, జడల్‌పేట కాంగ్రెస్ అధ్యక్షుడు గుడి రాజిరెడ్డి, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ విచారణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ కే.జీ.బాలకృష్ణన్‌తో సమావేశమైన – ఎంపీ రవిచంద్ర



దళిత క్రిస్టియన్లకు షెడ్యూల్డ్ క్యాస్ట్ (ఎస్సీ) హోదా కల్పించాలనే ప్రధాన డిమాండ్‌పై బీఆర్ఎస్ ప్రతినిధి బృందం జాతీయ విచారణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ కే.జీ.బాలకృష్ణన్ తో మంగళవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో సమావేశమైంది.ఈ అంశానికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన ఒక నివేదికను కమిషన్ ఛైర్మన్‌కు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ ఐపీఎస్ అధికారి, పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, తెలంగాణ ఫుడ్స్ మాజీ ఛైర్మన్ మేడె రాజీవ్ సాగర్ తదితర ప్రముఖులతో కూడిన ప్రతినిధి బృందం అందజేసింది

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఛైర్మన్



వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పులి ప్రియాంక అనిల్ మంగళవారం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా దంపతులు ఎమ్మెల్యే గారి ఆశీర్వాదం తీసుకుని, శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పులి ప్రియాంక అనిల్ ను అభినందిస్తూ, ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.నూతన ఛైర్మన్ కు శుభాకాంక్షలు తెలియజేసి, పదవిలో విజయవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య

ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య అందుతుందని మహా ముత్తారం మండలము స్తంభం పల్లి గ్రామ సర్పంచ్ జంగిడి కీర్తన శ్రీనివాస్ అన్నారు. ములుగు పల్లి ఉపాధ్యాయులు బడి బాట కార్యక్రమం లో భాగంగా స్తంభం పల్లి (పి పీ )లో బడి బాట కరపత్రాలు గ్రామం లోని తల్లి దండ్రులకు అందచేసి ర్యాలీ నిర్వహించారు.సర్పంచ్ కీర్తన శ్రీనివాస్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడిలోనూ ఉండాలని ములుగు పల్లి ఉన్నత పాఠశాలలో అంకితభావం అనుభవం గల ఉపాధ్యాయులచే విద్యాబోధన కొనసాగుతుందని రుచికరమైన మధ్యాహ్న భోజనం వారానికి మూడు కోడిగుడ్లు రాగి జావా పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు రెండు జతల యూనిఫామ్స్ బాలబాలికలకు ప్రత్యేకమైన పరిశుభ్రమైన మరుగుదొడ్లు పాఠశాల వ్యాయామ విద్య ,సైన్స్ క్లబ్ ప్రయోగాల ద్వారా విద్యాబోధన సాగుతోంది అని ఇక్కడి గ్రామం లో అయిదవ తరగతి పూర్తి అయిన విద్యార్థులు ఆరో తరగతికి ములుగు పల్లి ఉన్నత పాఠశాలకు వచ్చేలా కృషి చేస్తా నని అన్నారు.బయాలజీ టీచర్ కామిడి సతీశ్ రెడ్డి మాట్లాడుతూ ములుగు పల్లి లో టెన్త్ ఫలితాలలో అందరు ఉత్తీర్ణత సాధించి మండల స్థాయిలో టాపర్ గా నిలిచారని అన్నారు

ప్రభుత్వ పాఠశాలలకు గ్రామాల్లోని పిల్లలను పంపడం మీ బాధ్యతగా భావించి పంపాలని వారిని ఉన్నతమైన ఉత్తమమైన పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తమదేనని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోడేటి వెంకటేష్ స్తంభం పల్లి యూత్ నాయకులు పసుల రామ్ ,జాడి అజయ్ ,




చరణ్ ,పసుల రాజ్ కుమార్,రాజేంద్ర ప్రసాద్,సూడిది ప్రవీణ్,పసుల రమేష్ రామ్ చరణ్ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జులైవాడ లో స్వచ్ఛందంగా ఓటరు, లేబర్ కార్డుల నమోదు కార్యక్రమం.

### – సేవా కార్యక్రమాలతో దూసుకుపోతున్న అంకం లక్ష్మణ్,

జులైవాడ ప్రాంతానికి చెందిన యువ నాయకుడు అంకం లక్ష్మణ్ ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు దాటిన యువతి, యువకులకు ఓటర్ కార్డు నమోదు, లేబర్ కార్డు నమోదు కార్యక్రమాన్ని గత రెండు రోజులుగా స్వచ్ఛందంగా నిర్వహించారు. టిఆర్ఎస్ యువ నాయకుడు రాకేష్ రెడ్డి అనుచరుడు అంకం లక్ష్మణ్ ఆలోచనతో,తన స్నేహితుల సహాయంతో కొనసాగించిన ఈ కార్యక్రమంలో సుమారు 700 కుటుంబాలు పాల్గొని తమ ఓటర్ కార్డు, లేబర్ కార్డును నమోదు చేసుకున్నారు. స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు చేయాల్సిన కార్యక్రమాన్ని యువ నాయకుడు లక్ష్మణ్ చేయడం పట్ల కాలనీవాసులు ఆయన్ను అభినందించారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ జులైవాడ ప్రాంతంలో అనేకమంది కూలీలు, ఆటో డ్రైవర్లు, తమకు లేబర్ కార్డు గురించి అవగాహన లేకపోవడం వల్ల తాను దగ్గరుండి వారికి అవగాహన కల్పించి లేబర్ కార్డు నమోదు చేయిస్తున్నామన్నారు. రాబోయే కాలంలో కూడా పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను ప్రజల్లోకి తన వంతు సహాయంగా తీసుకెళ్తానని, సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గునిగంటి చందర్, శివరాత్రి నాగరాజు, బలవంతుల అశోక్, పాముల రమేష్, గద్దెల వంశీ, ఆరూరి ప్రేమ్ కుమార్, గద్దెల శరత్



తదితరులు పాల్గొన్నారు.

## ఏడేళ్ల క్రితం తండ్రి హత్య కేసు.. కొడుకు, కూతురుకు ఉరిశిక్ష

### – మేడ్చల్ జిల్లా కోర్టు సంచలన తీర్పు,

### – భార్యకు జీవిత ఖైదు,



ఏడేళ్ల క్రితం హైదరాబాద్ మౌలాలీలో జరిగిన అత్యంత దారుణ తండ్రి హత్య కేసులో మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. కన్నతండ్రిని విషప్రయోగం చేసి హత్య చేసి, అనంతరం మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా నరికి బకెట్లలో దాచిపెట్టిన కేసులో కొడుకు, కూతురుకు ఉరిశిక్ష విధించింది. హత్య కుట్రలో పాలుపంచుకున్న భార్యకు జీవిత ఖైదు ఖరారు చేసింది.మేడ్చల్‌మల్కాజిగిరి ప్రిన్సిపల్ జిల్లా & సెషన్స్ జడ్జి వి. బాల భాస్కర్ రావు ఈ కేసులో తీర్పు వెలువరిస్తూ, నిందితులు కిషన్ సుతార్ అలియాస్ రాహుల్ (47), ప్రఫుల్ల అలియాస్ పప్పి (36)లకు ఉరిశిక్ష విధించారు. అలాగే హతుడి భార్య గంగాబాయి (65)కి వయస్సు, ఆరోగ్య పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని జీవిత ఖైదు విధించారు. హత్య, కుట్ర, సాక్ష్యాల ధ్వంసం వంటి అభియోగాలు రుజువయ్యాయని కోర్టు పేర్కొంది.

ఏం జరిగింది?

పోలీసుల దర్యాప్తు ప్రకారం, మౌలాలి ఆర్టీసీ కాలనీలో నివసించే మారుతి సుతార్ (70) రైల్వే శాఖలో గూడ్స్ ట్రైన్ డ్రైవర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందారు. ఆయనకు నెలకు సుమారు రూ.30 వేల పెన్షన్ వచ్చేది. అదే డబ్బు కోసం కుటుంబ సభ్యులు తరచూ ఒత్తిడి తెచ్చేవారని దర్యాప్తులో తేలింది. డబ్బులు ఇవ్వడంపై తరచూ తగాదాలు జరుగుతుండటంతో ముగ్గురు కలిసి హత్యకు కుట్ర పన్నినట్లు పోలీసులు కోర్టులో వెల్లడించారు.విషప్రయోగం చేసి హత్య.. బకెట్లలో మృతదేహం

2019 ఆగస్టు 16న నిందితులు 'ఉమ్మెత్త' (దత్తూరా/డాటూరా) గింజల పొడిని ఆహారంలో కలిపి మారుతి సుతార్‌కు ఇచ్చినట్లు విచారణలో తేలింది. కొన్ని రోజుల పాటు విషప్రయోగ ప్రభావాన్ని పరీక్షించిన తర్వాత హత్య చేసినట్లు అభియోగాలు రుజువయ్యాయి. మరణం అనంతరం మృతదేహాన్ని ముక్కలు చేసి ఆరు ప్లాస్టిక్ బకెట్లలో ఇంట్లోనే దాచిపెట్టినట్లు కోర్టులో వెల్లడైంది. ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటన వెలుగులోకి వచ్చింది.

'రేర్ ఆఫ్ రేర్' కేసు కోర్టు వ్యాఖ్య

ఈ హత్య అత్యంత క్రూరంగా, పథకం ప్రకారం జరిగినదని, సమాజాన్ని కలవరపరిచే ఘటనగా భావిస్తూ కోర్టు దీన్ని "రేర్ ఆఫ్ రేర్" కేటగిరీ కేసుగా పరిగణించినట్లు సమాచారం. ఆర్థిక ప్రయోజనం కోసం కన్నతండ్రినే హత్య చేయడం, మృతదేహాన్ని దారుణంగా ముక్కలు చేయడం వంటి అంశాలను తీవ్రంగా పరిగణించిన కోర్టు కొడుకు, కూతురుకు మరణదండన విధించింది. భార్యకు మాత్రం వయస్సు దృష్ట్యా జీవిత ఖైదు విధించింది.ఈరోజే తీర్పుఈ సంచలన తీర్పు జూన్ 9, 2026న వెలువడింది. అయితే కోర్టు విచారణ సోమవారం పూర్తై, తీర్పు వివరాలు ఈరోజు వెలుగులోకి వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ కేసు తీవ్ర చర్చనీయాంశమైంది.

## విద్యుత్ అభివృద్ధి పనులకు 60.62 కోట్లతో శంకుస్థాపన

### - డిప్యూటీ సీఎం భట్టి,

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రూ.60.62 కోట్ల విలువైన 7 విద్యుత్ సబ్‌స్టేషన్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు రిబ్బన్ కట్ చేసే ప్రారంభించి శంకుస్థాపనలు చేశారు. తొలుత స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గానికి విచ్చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గారిని శాలువాతో సత్కరించే ఘన స్వాగతం పలికారు...ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యుత్ సేవలను అందించేందుకు కృషి చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటు ద్వారా విద్యుత్ సరఫరా సామర్థ్యం పెరగడంతో పాటు రైతులు, గృహ



వినియోగదారులు, పారిశ్రామిక వర్గాలకు మెరుగైన సేవలు అందనున్నాయని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు..

ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ ఖుస్రో పాషా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి గారు, , ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# 'పెద్ది' వివాదంపై నిత్య మీనన్ సంచలన వ్యాఖ్యలు!




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో జూన్ 4న విడుదలైన 'పెద్ది' సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లతో దూసుకుపోతోంది. అయితే, ఈ సినిమాలో హీరోయిన్ జాన్వీ కపూర్ (అచ్చియమ్మ పాత్ర)ను చూపించిన విధానంపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. హీరోయిన్ ఇంట్రడక్షన్ సీన్‌లో ఆమె శరీరాన్ని జూమ్ చేస్తూ చూపించడం, ఆమె ప్రమేయం లేకుండా హీరో తాకే సీన్లను రొమాంటిక్‌గా చూపించడంపై ప్రేక్షకులు మండిపడుతున్నారు. ఈ వివాదంపై తాజాగా స్టార్ నటి నిత్య మీనన్ సంచలన వ్యాఖ్యలు చేసింది. తాను ఇంకా ఈ సినిమా చూడలేదని చెబుతూనే.. జాన్వీ కపూర్‌కు ఎదురవుతున్న విమర్శలపై నిత్య మీనన్ స్పందించారు. "సినిమాల్లో మహిళలను కేవలం ఒక అందాల వస్తువుగా (Objectification) చూపించడాన్ని నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. ఇలాంటి సీన్లు చేసేటప్పుడు నటీనటులకు కొన్ని హద్దులు ఉండాలి. తమకు నచ్చని సీన్లు ఉన్నప్పుడు 'మేము ఇది చేయలేం' అని నిర్మొహమాటంగా చెప్పే ధైర్యం ఉండాలి. కెరీర్ ప్రారంభం నుంచే ఇలాంటి విషయాల్లో కచ్చితమైన నిర్ణయాలు తీసుకోవడం చాలా ముఖ్యం" అని నిత్య మీనన్ ఒక ఇంటర్వ్యూలో అభిప్రాయపడింది.

దక్షిణాది సినిమాలనే అనడం తప్పు

కేవలం సౌత్ ఇండియన్ సినిమాల్లోనే ఇలా జరుగుతుందనే ప్రచారాన్ని నిత్య మీనన్ తప్పుబట్టింది. ఇది కేవలం ఒక్క పరిశ్రమకు సంబంధించిన సమస్య కాదని, బాలీవుడ్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా కమర్షియల్ సినిమాల్లో గ్లామర్‌కే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొంది. గతంలో సీనియర్ నటి అను అగర్వాల్ కూడా ఇదే తరహాలో స్పందిస్తూ..

నటీనటులు తమ గౌరవాన్ని తగ్గించే పాత్రలను తిరస్కరించాలని కోరింది. జాన్వీ కపూర్ కూడా పోస్ట్ ప్రొడక్షన్ సమయంలో కొన్ని సీన్లపై అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం.

దర్శకుడి క్షమాపణ.. సీన్ల కటింగ్

ఈ వివాదంపై దర్శకుడు బుచ్చిబాబు సానా స్పందిస్తూ ప్రేక్షకులకు బహిరంగ క్షమాపణలు చెప్పారు. ప్రేక్షకుల అభ్యంతరాలను గౌరవిస్తూ సినిమాలోని వివాదాస్పద సీన్లకు సంబంధించిన దాదాపు 3 నిమిషాల ఫుటేజీని థియేట్రికల్ వెర్షన్ నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు.


ఒకవైపు ఈ క్యారెక్టరైజేషన్‌పై ఇండస్ట్రీలో పెద్ద ఎత్తున చర్చ నడుస్తున్నప్పటికీ, 'పెద్ది' సినిమా మాత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టిస్తూ కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది.

# 6 గంటల మేకప్.. 12 గంటల షూటింగ్.. కార్తీ డెడికేషన్‌కు అవాక్కవాల్సిందే!



తమిళ స్టార్ హీరో కార్తీ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ప్రాజెక్ట్‌లలో సర్దార్2 ఒకటి. డైరెక్టర్ పీఎస్ మిత్రన్ రూపొందిస్తున్న ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా పనిచేసిన జార్జ్ సి విలియమ్స్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో సినిమా చుట్టూ మళ్లీ భారీ హైప్ ఏర్పడింది. షూటింగ్ పూర్తై చాలా నెలలు గడిచినా రిలీజ్ డేట్ పై ఎలాంటి క్లారిటీ లేకపోవడంతో ఫ్యాన్స్ నిరాశ చెందుతున్న టైమ్ లో ఆయన వెల్లడించిన విషయాలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన జార్జ్ సి విలియమ్స్, సర్దార్2 తన కెరీర్‌లోనే అతి పెద్ద సినిమా అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం ఏకంగా 8 భారీ సెట్లను నిర్మించారని, దాదాపు 15 నెలల పాటు షూటింగ్ కొనసాగిందని వెల్లడించారు. సినిమా స్కేల్‌ను బట్టి చూస్తే ఇది సాధారణ సీక్వెల్ కాదని, మొదటి భాగాన్ని మించి మరింత భారీ స్థాయిలో రూపొందించారని ఆయన కామెంట్స్ సూచిస్తున్నాయి. ముఖ్యంగా సినిమాలోని ఎయిర్‌క్రాఫ్ట్ ఫైట్ సీక్వెన్స్ ఆడియన్స్ ను ఆశ్చర్యపరుస్తుందని, అలాగే ఇంటర్వెల్ బ్లాక్ థియేటర్లలో భారీ రెస్పాన్స్ ను తెచ్చుకునే అవకాశం ఉందని చెప్పారు. ప్రస్తుతం ఎడిటింగ్, సీజీ వర్క్ జరుగుతోందని, అన్ని పనులు పూర్తైన తర్వాత రిలీజ్‌పై మేకర్స్ త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశముందని ఆయన సంకేతాలు ఇచ్చారు. అయితే జార్జ్ వ్యాఖ్యల్లో ఎక్కువగా ఎట్రాక్ట్ చేస్తోంది కార్తీ డెడికేషన్ గురించిన అంశమే. సర్దార్ పాత్ర కోసం ప్రత్యేకమైన మేకప్ ప్రాసెస్‌ను అనుసరించిన కార్తీ, పాత్రను నమ్మదగిన విధంగా చూపించేందుకు ఎన్నో కష్టాలు పడ్డారని ఆయన తెలిపారు. సాధారణంగా ఆ మేకప్ సుమారు ఆరు గంటల వరకు మాత్రమే పర్ఫెక్ట్‌గా ఉంటుందని, కానీ షూటింగ్ అవసరాల దృష్ట్యా కార్తీ ఎనిమిది నుంచి పన్నెండు గంటల వరకు నిరవధికంగా పనిచేసేవారని వెల్లడించారు. మేకప్ లిమిటేషన్స్ ఉన్నప్పటికీ షూటింగ్ ఆపకుండా ఫుల్ డెడికేషన్ తో పనిచేయడం తనను ఆశ్చర్యపరిచిందని జార్జ్ చెప్పారు. ఒక నటుడిగా మాత్రమే కాకుండా కథ, పాత్ర, టెక్నికల్ అంశాలపై కూడా కార్తీకి ఉన్న అవగాహన సినిమా క్వాలిటీని మరింత పెంచిందని ఆయన ప్రశంసించారు. ఇక మార్కెట్ పరంగా కూడా సర్దార్2పై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. మొదటి భాగం సక్సెస్ కావడంతో ఈ సీక్వెల్‌కు తమిళంతో పాటు తెలుగు, హిందీ మార్కెట్లలో కూడా మంచి డిమాండ్ ఏర్పడింది. భారీ యాక్షన్ ఎపిసోడ్లు, ఇంటర్నేషనల్ లెవెల్ విజువల్స్, స్పై థ్రిల్లర్ ఎలిమెంట్స్ కారణంగా ఈ సినిమా కార్తీ కెరీర్‌లోనే అతిపెద్ద పాన్ ఇండియా రిలీజ్‌గా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవల కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోకపోవడంతో కార్తీకి కూడా ఒక బలమైన కమర్షియల్ హిట్ అవసరమైన పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో జార్జ్ సి విలియమ్స్ కామెంట్స్ వింటుంటే, సర్దార్2 కేవలం మరో సీక్వెల్ మాత్రమే కాకుండా కార్తీ కెరీర్‌ను కొత్త స్థాయికి తీసుకెళ్లే ప్రాజెక్ట్‌గా మారే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పుడు అభిమానుల దృష్టి మొత్తం రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ పైనే నిలిచింది.

# పూల లెహంగాలో ఆకట్టుకుంటున్న సుప్రీత.. లేటెస్ట్ లుక్ వైరల్!




ఇక జుట్టును పోనీటైల్ చేసిన ఈమె.. సిల్వర్ కలర్ జువెలరీ తో తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసుకుంది. మొత్తానికైతే లెహంగా అందాలతో చూడచక్కని బొమ్మలా అందరి దృష్టిని ఆకర్షించింది సుప్రీత .సాధారణంగా సోషల్ మీడియాలో సెలబ్రిటీలకు ఊహించని పాపులారిటీ ఉంటుంది. ఆ పాపులారిటీని ఉపయోగించుకొని సెలబ్రిటీలు అభిమానులకు దగ్గర అవ్వడమే కాకుండా తమ వారసులను, కుటుంబ సభ్యులను కూడా ఆడియన్స్ కు దగ్గర చేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే ఇండస్ట్రీలోకి అడుగు పెట్టకముందే తల్లితో సమానంగా ఆదరణ అందుకుంటూ అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది సుప్రీత. సీనియర్ నటీమణి సురేఖ వాణి కూతురిగా సోషల్ మీడియా యూజర్స్ కి పరిచయమైన ఈ చిన్నది అక్కడ తన తల్లితో కలిసి ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ మరింత వైరల్ అయింది లెహంగా లుక్ లో సుప్రీత అందాలు.. ముఖ్యంగా కరోనా సమయంలో తల్లితో గడిపిన ప్రతి సందర్భాన్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఊహించని ప్రేక్షక ఆదరణ సొంతం చేసుకుంది. అలాంటి ఈమె ఈ మధ్యకాలంలో లంగా వోణీ, చీరకట్టులో సాంప్రదాయంగా కనిపిస్తూ మెస్మరైజ్ చేస్తోంది. ఒకవైపు సాంప్రదాయంగా కనిపిస్తూనే.. మరొకవైపు తన గ్లామర్ అందాలతో కుర్ర కారుకు కునుకు లేకుండా చేస్తోందని చెప్పవచ్చు. ఈమె ధరించిన లేటెస్ట్ లెహంగా విషయానికి వస్తే.. ఆరంబ్ బ్రైడల్ స్టూడియో డిజైన్ చేసిన ప్రింటెడ్ లంగాకు దీనికి కాంబినేషన్లో హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన స్లీవ్ లెస్ ఆలివ్ గ్రీన్ బ్లౌజ్ ధరించి ఆకట్టుకుంది. అలాగే ఆలివ్ గ్రీన్ కలర్ చున్నీతో తన మేకోవర్ ను ఫుల్ ఫీల్ చేసుకుంది. ట్రెడిషనల్ లుక్ కి కుర్రకారు ఫిదా.. ఇక జుట్టును పోనీటైల్ చేసిన ఈమె.. సిల్వర్ కలర్ జువెలరీ తో తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసుకుంది. మొత్తానికైతే లెహంగా అందాలతో చూడచక్కని బొమ్మలా అందరి దృష్టిని ఆకర్షించింది సుప్రీత . ఇక సుప్రీత లేటెస్ట్ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. నిత్యం చిట్టి పొట్టి బట్టలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె ఈ మధ్యకాలంలో ఎక్కువగా ట్రెడిషనల్ గా తయారవుతూ అందరి దృష్టిని ఆకట్టుకోవడంతో అమ్మడిలో మార్పు వచ్చింది అంటూ నెటిజన్స్ సరదాగా కామెంట్లు చేస్తున్నారు హీరోయిన్ గా తొలి అడుగు.. ఇక సుప్రీత సినిమాల విషయానికి వస్తే.. బిగ్ బాస్ మాజీ కంటెస్టెంట్, సీరియల్ నటుడు అమర్దీప్ చౌదరితో కలిసి చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయి అనే సినిమా ద్వారా హీరోయిన్గా ఇండస్ట్రీకి పరిచయం కాబోతోంది. మల్యాద్రి రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎ3 మీడియా పతాకం పై మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని నిర్మించక ముందు ఈయన వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన శబరి సినిమాను నిర్మించారు. ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటుంది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.


# రివ్యూలు రాయడం ఒక రకమైన ప్రజాసేవ

## : రామ్ గోపాల్ వర్మ



ఇటీవలి కాలంలో చిత్ర పరిశ్రమ గురించి జరుగుతున్న అతిపెద్ద చర్చ.. 'సినిమా రివ్యూలు'. రివ్యూవర్ల వల్లే థియేటర్లకు జనాలు రావడం లేదని, నెగెటివ్ టాక్ స్ప్రెడ్ చేసి సినిమాలను దెబ్బతీస్తున్నారని చాలా మంది స్టార్ నటులు, నిర్మాతలు బహిరంగంగానే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరేమో థియేటర్ల టికెట్ ధరలు, ఓటీటీల ప్రభావం వల్లనే ప్రేక్షకులు రావడం లేదని వాదిస్తున్నారు. ఈ హాట్ టాపిక్‌పై తాజాగా వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తనదైన శైలిలో స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రివ్యూవర్లు సినిమా పరిశ్రమ కోసం పని చేసేవాళ్లు కాదని, వారు పూర్తిగా ప్రేక్షకులకు చెందినవారని ఆర్జీవీ స్పష్టం చేశారు. "ఒక సినిమా చెత్తగా ఉన్నప్పుడు.. ప్రేక్షకులు తమ కష్టార్జితాన్ని, అమూల్యమైన సమయాన్ని వృథా చేసుకోవద్దని ఒక విమర్శకుడు హెచ్చరిస్తే, అది ఒక రకమైన ప్రజాసేవ లేదా దాతృత్వంతో సమానమౌతుంది" అని వర్మ అభిప్రాయపడ్డారు.ఈ రోజుల్లో సినిమా టికెట్ల ధరలు, థియేటర్లలో స్నాక్స్ రేట్లు విపరీతంగా పెరిగిపోయాయని ఆర్జీవీ గుర్తుచేశారు. ఒక సామాన్య కుటుంబం థియేటర్‌కు వెళ్లాలంటే భారీగా ఖర్చు చేయాల్సి వస్తోందని.. ఇలాంటి పరిస్థితుల్లో రివ్యూవర్లు సామాన్య ప్రేక్షకుడి జేబుకు ఒక రక్షణ కవచంలా నిలుస్తున్నారని కొనియాడారు. సినిమా నచ్చకపోతే రివ్యూల వల్ల ఫ్లాప్ అయిందని నిర్మాతలు ఏడవడం మానేసి, కంటెంట్‌ను ఎలా ఇంప్రూవ్ చేసుకోవాలో చూసుకోవాలనే అర్థం వచ్చేలా వర్మ చేసిన కామెంట్స్ ఇప్పుడు టాలీవుడ్‌లో వైరల్‌గా మారాయి.

# 'పెద్ది' సక్సెస్‌పై అల్లు అర్జున్ పోస్ట్, రామ్ చరణ్ క్రేజీ రిప్లై



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, డైరెక్టర్ బుచ్చిబాబు సనా కాంబినేషన్‌లో వచ్చిన 'పెద్ది' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. జూన్ 4న విడుదలైన ఈ క్లాసిక్ విలేజ్ డ్రామా ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ నేపథ్యంలోనే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా 'పెద్ది' చిత్ర బృందానికి, ముఖ్యంగా తన బ్రదర్ రామ్ చరణ్‌కు అభినందనలు తెలుపుతూ ఒక ప్రత్యేకమైన పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అయింది.

తాజాగా అల్లు అర్జున్ అభినందనలపై రామ్ చరణ్ స్పందించారు. అల్లు అర్జున్ పెట్టిన పోస్ట్‌ను రీ-షేర్ చేస్తూ.. "నీ విషెస్ నాకు, అలాగే మా మొత్తం 'పెద్ది' టీమ్‌కు ఎంతో ప్రత్యేకం బన్నీ. థాంక్యూ సో మచ్" అంటూ చరణ్ తన ప్రేమాభిమానాలను చాటుకున్నారు. అంతేకాదు, ప్రస్తుతం అల్లు అర్జున్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'రాకా' కోసం తాను కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్టార్ హీరోలు ఇద్దరూ ఒకరి సినిమాలను మరొకరు ప్రమోట్ చేసుకుంటూ, ఇలా ఒకరికొకరు సపోర్ట్‌గా నిలవడం ఇండస్ట్రీలో ఒక గొప్ప హెల్తీ వాతావరణానికి నిదర్శనమని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. హీరోల మధ్య ఉన్న ఈ బాండింగ్ చూసి అటు మెగా, ఇటు అల్లు అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.

# భయపెట్టనున్న జాన్వీ కపూర్...

## 'తుంబాడ్' దర్శకుడితో హారర్ జానర్‌లో కొత్త సినిమా!



బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ వరుసగా భారీ ప్రాజెక్టులతో దూసుకుపోతున్నారు. తాజాగా ఆమె మరో ఆసక్తికర చిత్రానికి అంగీకరించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. కల్ట్ క్లాసిక్ హారర్ ఫిల్మ్ 'తుంబాడ్' ఫేమ్ దర్శకుడు రాహి అనిల్ బర్వే దర్శకత్వంలో ఓ భారీ క్రీచర్ హారర్ చిత్రంలో నటించేందుకు జాన్వీ చర్చలు జరుపుతున్నట్టు బాలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన చర్చలు ప్రస్తుతం చివరి దశలో ఉన్నాయని సమాచారం. అంతా సవ్యంగా జరిగితే ఈ ఏడాది చివర్లోనే సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది. ప్రముఖ నిర్మాణ సంస్థ జియో స్టూడియోస్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. 'తుంబాడ్' తర్వాత రాహి అనిల్ బర్వే హారర్ జోనర్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన దర్శకత్వంలో సినిమా అనగానే ప్రేక్షకుల్లోను, పరిశ్రమలోను ఆసక్తి నెలకొంది.ఈ చిత్రానికి సంబంధించిన కథ, ఇతర నటీనటుల వివరాలను మేకర్స్ చాలా గోప్యంగా ఉంచుతున్నారు. అయితే, జాన్వీతో చర్చలు ఫలించి, ఆమె ఈ ప్రాజెక్టులో భాగమైతే తన కెరీర్‌లో ఇది మరో ముఖ్యమైన సినిమా అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం రాహి అనిల్ బర్వే పలు హారర్ ప్రాజెక్టులతో బిజీగా ఉండగా, వాటిలో ఇది ఒకటని తెలుస్తోంది. ఈ వార్తలపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# 'సంబరాల ఏటి గట్టు' లేటెస్ట్ అప్డేట్..

## కీలకపాత్రలో బాలీవుడ్ ప్రముఖుడు!



మెగా హీరో సాయి దుర్గా తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'సంబరాల ఏటి గట్టు'. రోహిత్ కేపీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా మరో కీలక షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసుకుంది. ముంబైలో నిర్వహించిన ఈ తాజా చిత్రీకరణ పూర్తయినట్లు చిత్ర యూనిట్ వర్గాలు వెల్లడించాయి. ఈ షెడ్యూల్‌లో ఒక ప్రముఖ బాలీవుడ్ నటుడు కీలకపాత్రలో నటించినట్లు సమాచారం. అయితే, ఆ నటుడి వివరాలను చిత్రబృందం ప్రస్తుతానికి గోప్యంగా ఉంచింది. ఈ కలయిక సినిమాకు జాతీయస్థాయిలో మరింత ఆదరణ కల్పిస్తుందని విశేలేషకులు భావిస్తున్నారు.బ్లాక్‌బస్టర్ చిత్రం 'హనుమాన్'ను నిర్మించిన ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సుమారు రూ. 125 కోట్ల భారీ బడ్జెట్‌తో ఒక గ్రాండ్ యాక్షన్ డ్రామాగా దీనిని రూపొందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లలో సాయి దుర్గా తేజ్ మేకోవర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమాలో 'బాలి' అనే శక్తివంతమైన పాత్రలో ఆయన తన విశ్వరూపాన్ని ప్రదర్శించనున్నారు. ఈ చిత్రంలో ఐశ్వర్య లక్ష్మి కథానాయికగా నటిస్తుండగా, జగపతి బాబు, శ్రీకాంత్, సాయికుమార్, అనన్య నాగళ్ల, రవికృష్ణ వంటి ప్రముఖ నటీనటులు ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. పీటర్ హెయిన్ పర్యవేక్షణలో రూపొందుతున్న స్టంట్స్, అజనీష్ లోక్‌నాథ్ సంగీతం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో భారీ స్థాయిలో విడుదల కానున్న ఈ ప్రాజెక్టు కోసం సాయి దుర్గా తేజ్ దాదాపు రెండేళ్లుగా శ్రమిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా, త్వరలోనే విడుదల తేదీపై చిత్రబృందం స్పష్టత ఇవ్వనుంది.